విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, గురువారం 22, మే 2025

ఉధృతంగా పారుతున్న వేదవతి హగిరి నది...

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని మాల్యం దగ్గర గల వేదవతి హగరి నది మంగళవారం కురిసిన భారీ వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్నది, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అలాగే మాల్యం నుండి కనేకల్‌కు హగరి వైపుగా ఎవరు వెళ్లకూడదని, మాల్యంకు వెళ్లే ప్రజలు చెరువుగట్టు మీదుగా వెళ్లాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. అలాగే అందరూ అప్రమత్తమై ఉండాలని, ఇక ముందు కూడా భారీ వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పిడుగులు పడే అవకాశం కూడా ఉందన్నారు. ప్రజలు చెట్ల కింద ఉండకూడదని సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని సూచించారు.

బీఫార్మసీ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-జెఎన్టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రెల్‌లో నిర్వహించిన బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19) రెగ్యులర్, సప్లిమెంటరీ, బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను బుధవారం ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య ఆదేశాలతో డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్ అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎం.అంకారావు, డాక్టర్ ఎస్.శ్రీధర్ విడుదల చేశారు. పరీక్షా ఫలితాలను జెఎన్‌టీయూ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు.

స్నాతకోత్సవం విజయవంతంపై వీసీ, రిజిస్ట్రార్ హర్షం

.విశాలాంధ్ర-జెఎన్టియుఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయ 14వ స్నాతకోత్సవము విజయవంతం పై ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు.. బుధవారం ఉపకులపతి కాన్ఫరెన్స్ హాల్లో డైరెక్టర్లు, వివిధ కమిటీల కన్వీనర్లు, మెంబర్లు, కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్, భోధన సిబ్బంది, భోధనేతర సిబ్బంది సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రతి ఉద్యోగి సహకారం ఉందని, అందరి తోడ్పాటుతోనే ఇది విజయవంతమైందని తెలిపారు. ప్రత్యేక కమిటీలు వేసి ఎటువంటి సమస్యలు రాకుండా స్నాతకోత్సవం నిర్వహించామన్నారు. ఈ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేసిన జిల్లా అధికారిక యంత్రాంగానికి, పోలీసు శాఖ, విశ్వవిద్యాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపక బృందం, విశ్వవిద్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ల్యాబ్ రికార్డులు తనిఖీ

విశాలాంధ్ర-యాడికి: చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు రికార్డులను తనిఖీ చేసి గ్రామంలో తీసిన రక్త పూతలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు గ్రామంలో ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని ల్యాబును పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతికి సూచనలు ఇచ్చారు. జ్వరంతో వచ్చిన ప్రతి ఒక్కరికి మలేరియా డెంగీ టైఫాయిడ్ చికెన్ గున్యా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చుక్కలూరు మేల్ సూపర్వైజర్ ఎంపీ నారాయణ ఫిమేల్ సూపర్వైజర్ బి.హేమలత, ఏఎన్ఎం జి మేరీ, ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతి ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

దేవుని మన్యం భూములు కౌలుకు వేలం...

విశాలాంధ్ర-పామిడి : మండలంలోని నెమళ్ళపల్లె గ్రామంలో ఉన్న శ్రీఆంజనేయ, ఈశ్వర, పోతులయ్య స్వాముల దేవాలయాలకు చెందిన భూములను గుత్తి ఈఓ నాగేంద్రుడు వారి ఆధ్వర్యంలో మొత్తం విస్తీర్ణం 19.13 ఎకరాల భూమిని బుధవారం బహిరంగ వేలం వేయగా మొత్తం రూ.76,500లు వచ్చింది. ఈ భూములకు గత సంవత్సరం రూ.44,700లు రాగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 31800 అదనంగా పెరిగింది. ఈ కార్యక్రమంలో నెమళ్ళ పల్లె గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారని, పామిడి కార్యనిర్వహణాధికారి ఎ.కృష్ణయ్య తెలిపారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని హిరేహల్ గ్రామంలో బుధవారం ఎస్సై గురుప్రసాద్ రెడ్డి గ్రామంలో వచ్చి ద్విచక్ర వాహనం, కార్లు నడిపే వారికి రాస్తా సురక్ష గురించి అవగాహన కల్పించారు ద్విచక్ర వాహనం నడిపేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడుపు రాదని తెలియజేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా ఉండాలనీ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజ్ రామాంజనేయులు రంగారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డిఎంఈ ఆదేశాల అమలులో జాప్యం ఎందుకు ?

- మెస్ బిల్లులు స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రిన్సిపాల్ వెనుకంజ ఎందుకు?
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..
- ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోవడంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎందుకు వెనుకంజ వేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ప్రశ్నించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లుల గందరగోళం మంగళవారం జరిగిన విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. వైద్య రాష్ట్ర శాఖ నుంచి విచారణ కోసం మెడికల్ కళాశాలకు విచ్చేసి మధ్యాహ్నం వరకు విచారణ జరిపి విచారణలో విద్యార్థుల మెస్ బిల్లులు మాయ జరిగిందని, విద్యార్థుల మెస్ బిల్లులు కాజేసిన వారిపైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర శాఖ నుంచి ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ అయినా కూడా ఆదేశాలను పాటించడం లేదన్నారు. పోలీస్ స్టేషన్కు వెళ్లి మెస్ బిల్లులు కాల్ చేసిన వారిపై ఫిర్యాదు చేయకుండా నిర్లక్ష్యంగా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తు న్నారని మండిపడ్డారు. రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా నేను చేసిందే ఫైనల్ అన్న పద్ధతిలో ప్రిన్సిపాల్ ఉండడం సరైనది కాదని హితవు పలికారు. మెస్ బిల్లుల్లో రూ.20 లక్షలకు పైగా జరిగిన స్వాహా వ్యవహారంలో ప్రిన్సిపల్ హస్తం ఏమైనా ఉందా అని అనుమానం కలిగేలా ప్రిన్సిపాల్ వ్యవహార శైలి ఉందని తెలిపారు. ప్రిన్సిపల్ హస్తం లేకుంటే ఎందుకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర శాఖ ఆదేశాలతో ప్రిన్సిపాల్ తక్షణమే పోలీస్‌స్టేషన్లో విద్యార్థుల మెస్ బిల్లులు కాజేసిన వారిపైన కంప్లైంట్ నమోదు చేసి డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, నగర కోశాధికారి నాని, సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు ప్రవీణ్, దిలీప్, కౌశిక్ ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలు ఎనలేనివి

గుత్తి లో మాజీ సైనిక్ ఉద్యోగులు ర్యాలీ

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో బుధవారం ఆపరేషన్ సింధూ త్రిరంగ ర్యాలీ నిర్వహించారు. భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ పై జరిగిన యుద్ధములో పాకిస్తాన్ తీవ్రవాదులను అంతమొందించి వారి అఘాయిత్యాల స్థావరాలను పటాపంచలు చేసి దేశాన్ని రక్షించుటలో ప్రాణ త్యాగం చేసిన అనంతపురం జిల్లా జవాన్ మురళీ నాయక్ కు నివాళులు అర్పించి అతనితో పాటు ప్రాణ త్యాగం చేసిన జవాన్లకు అందరికి నివాలులు అర్పించి భారత దేశంలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా భారత దేశ యుద్ధ జవాన్ వీరులు చేసిన వీరోచిత పోరాటానికి గుర్తుగా మునిసిపాలిటీ లో ఆపరేషన్ సింధూ త్రిరంగ ర్యాలీ చేపట్టారు. ముందుగా గాంధీ విగ్రహం కూడలి నుండి రాజీవ్ కూడలివరకు ర్యాలీ చేపట్టారు."జనగనమన" దేశభక్తి గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా,మాజీ గుంతకల్లు శాసన సభ్యులు కొట్రికె మధుసూదన్ గుప్తా,బిజెపి పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప,నూరుల్ హసన్ భాష,జిల్లా బిజెపి నాయకులు, గుత్తి మునిసిపాలిటీ బి.జె.పి నాయకులు, మాజీ జవాన్లు, మునిసిపల్ మేనేజర్ రాంబాబు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా రాఘవేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మూడవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్వామివారికి ఉదయాన్నే సుప్రభాత సేవ పంచామృతాభిషేకము మహా మంగళహారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు భజన కార్యక్రమం పల్లకి సేవ లో పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాఘవేంద్ర స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

బంగారం దొంగిలించిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర గుంతకల్ : కదిరికి చెందిన ఎస్‌భాను(20) ఉబేదుల ఈనెల 13న గుంతకల్ టౌన్ జగ్జీవన్ రామ్ కాలనీలో తన తమ్ముడు ఫక్రువలి ఇంట్లో నామకరణం ఫంక్షన్ ఉందని వచ్చింది.17వ తేదీ తన వదిన ఒంట్లో బాగాలేదని ఆసుపత్రికి పిల్చుకొని పోతూ ఇంటికి బీగాలు వేసి వెళ్ళినది. తిరిగి వచ్చి చూడగా బీరువాలో ఉన్న 6 తులాల బంగారం నగలు కనపడకపోవడంతో రూరల్ పోలీసులు ఫిర్యాదు చేశారు. గుంతకల్ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ సీసీ పుటేజీల ఆధారంగా నిందితుడు మోకా శ్రీనివాస్(35)ను అదుపులోకి తీసుకుని బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కరించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం : సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జడ్పి సిఈఓ రామ చంద్రారెడ్డి, డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, ఉమ్మడి అనంత జిల్లాలో సమస్యలను జడ్పిటిసిలు, ఎంపీపీలు ఆయా శాఖల అధికారులకు లికిత పూర్వకంగా అందజేయాలని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ లో పలు మరమ్మతు పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అనంతపురం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ జడ్పీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సర్వజన ఆస్పత్రిలో రాత్రిపూట డ్యూటీ వేసిన వారు ఎమర్జెన్సీలో ఉన్నారా లేదా అనేది తనిఖీలు చేయాలని ఆసుపత్రిని మరింత బలోపేతం చేయాలని జిజిహెచ్ సూపరింటెండెంట్‌ని ఆదేశించారు. వర్షాకాలంలో విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని డీఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. చుక్కల భూములకు సంబంధించి ప్రతి శుక్రవారం జాబితాపై సమావేశం పెట్టి దరఖాస్తులను పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. కొత్తగా వచ్చిన ఆయా మండలాల ఏఈలకు ప్రోటోకాల్ గురించి వివరించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం సర్వజన ఆస్పత్రిలో రోజుకు 2 వేలు వరకు తక్కువ కాకుండా ఓపిలు చూడడం జరుగుతోందని, తాము హాస్పిటల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని, గత నాలుగైదు నెలల నుంచి ఆస్పత్రి గాడిలో పడిందన్నారు. జిజిహెచ్ కు వచ్చిన ప్రతి రోగికి తగిన చికిత్స అందించి పంపిస్తున్నారన్నారు. కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ... శెట్టూరు పీహెచ్సీలో డాక్టర్లను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఐదేళ్లలో ఎలాంటి రోడ్లు వేయలేద న్నారు. 50 ఏళ్ల నుంచి జిల్లాకు, కళ్యాణదుర్గంలో హాస్పిటల్ ద్వారా సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్‌కి సంబంధించిన సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి తాను ముఖ్యమంత్రిని కలిసి విన్నవించుకున్నామని, ఈ విషయమై 2024లో ఆగస్టులో కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశామని, ఆయన తిరిగి సమాధానం కూడా ఇచ్చారన్నారు. ఆర్డీటీని అందరం కలిసికట్టుగా కాపాడుకుందామన్నారు. సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ చుక్కల భూముల విషయమై అత్యవసరమైన, స్పష్టమైన కేసులకు సంబంధించి రైతుల వివరాలు అందించాలని, దరఖాస్తులు ఏ స్థాయిలో ఉన్నాయో తెప్పించుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడవాలి

కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ప్రభాకర్

విశాలాంధ్ర-గుంతకల్లు: భారతదేశానికి ఐటీ రంగాన్ని ఇచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి ఒక్కటే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ప్రభాకర్ అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దవల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి కొద్ది కాలంలోనే ఎనలేని సేవలందించి భారతదేశానికి ఐటీ రంగాన్ని ఇచ్చినటువంటి ఘనత ఒక్క రాజీవ్ గాంధీకే దక్కుతుందని చెప్పి మాట్లాడడం జరిగింది. రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో ప్రతి కార్యకర్తలు రాజీవ్ గాంధీ అడుగుజాడల్లోనే నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించి కాంగ్రెస్ పార్టీని తిరిగి రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ అధికారంలోకి తీసుకురావాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ అధ్యక్షుడు తగరం రామాంజనేయులు ,జిల్లా జనరల్ సెక్రెటరీ చిప్స్ భాష, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, గుంతకల్ బీసీ అధ్యక్షులు పుల్లన్న , తదితరులు పాల్గొన్నారు.

రూ.33 లక్షల సీఎం సహాయనిధి పంపిణీ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జబ్బుల బారిన పడి ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాల్లన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. బుధవారం కళ్యాణదుర్గం లోని ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను 30 మందికి 33 లక్షల రూపాయల చెక్కులను స్థానిక నాయకులతో కలసి అందజేశారు. కార్యక్రమంలో సెట్టూరు మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, గాజుల శ్రీరాములు, నాగిరెడ్డిపల్లి వెంకటేషులు, డిష్ మురళి, మార్కెట్ యార్డు చైర్మన్ భర్త గోళ్ళ రమేష్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంతరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, సర్పంచ్ సందీప్, లాల్ కృష్ణ, ఎంపీటీసీ లింగప్ప, తలారి సత్తి, సాయినాథ్, సురేంద్ర, లింగన్న పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ల ఏర్పాటు లో భాగంగా బొమ్మనహాల్ మండలం లోని శ్రీధర్ ఘట్ట గ్రామంలోరాజీఫ్ నివాసం లో సమావేశం నిర్వహించారు.జరిగిన సమావేశంలో అనంతపురం జిల్లా ప్రధానకార్యదర్శి గా రాజీఫ్ ,రాయదుర్గం నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు గా అనస్, ప్రధానకార్యదర్శి గా అనిల్ బొమ్మనహాల్ మండలం అధ్యక్షులు గా సిద్దయ్య, ఉపాధ్యక్షులు గా హనుమంతు, హిర హల్ మండలం అధ్యక్షులు గా లాల్ సబ్, బొమ్మనహాల్ మండలం యువజన అధ్యక్షులు గా ఇస్మాయిలు ను నియమించి రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు చేతులమీదుగా నియామకపత్రాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రచారకమిటి చైర్మన్ రేవు శ్రీనివాస్ మరియు వివిధ కులాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ బిసి ల హక్కుల కోసం అందరు పోరాడాలని, చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, ఓబీసీ క్రిమిలేయర్ తీసివేయాలని కోరారు.

ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా జి.సంతోష్ కుమార్..

విశాలాంధ్ర-అనంతపురం: ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నూతనంగా తాను ఎన్నికైనట్లు జి.సంతోష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 15-18 వరకు తిరుపతిలో జరిగిన ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలో సుఖ్జిందర్ మహేసరి ప్రధాన కార్యదర్శిగా, రౌషన్ కుమార్ సిన్హా అధ్యక్షుడిగా, 45 మంది కార్యవర్గ సభ్యులు, 107 మంది కౌన్సిల్ సభ్యులు నూతన నాయకత్వాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర నిర్వహణ కార్యదర్శ ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి ఆరుగురు నేతలను జాతీయ కౌన్సిల్ లోకి ఎంపిక చేయడం జరిగిందన్నారు. మహాసభలలో యువజన, విద్యార్థి, మహిళా,కార్మిక, కర్షక సమస్యలపై చర్చలు జరిగాయని, పాలకులు అవలంబిస్తున్న విధానాలపై నిర్దిష్టమైన చర్చలు జరిపి, భవిష్యత్ పోరాటాలను కార్యాచరణ ద్వారా రూపొందించిందన్నారు. నేడు దేశంలో కేంద్ర ప్రభుత్వం యువతను మతం పేరుతో విభజిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండించించారు. ప్రాథమిక హక్కులను హరిస్తున్న పాలకులపై సంఘటిత ఉద్యమాలు చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు ద్వారా మాత్రమే నిరుద్యోగం తగ్గుతుందన్నారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని రాష్ట్రంలో ప్రభుత్వ శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. వెంటనే నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఎటు వంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నేటి తిరంగా యాత్రలో స్వచ్ఛందంగా పాల్గొనండి ..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో నేడు నిర్వహించనున్న తిరంగా యాత్రలో రాజకీయాలకి అతీతంగా పౌరులందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ మండల కన్వీనర్ వద్ది రాజశేఖర్ బుధవారం పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్న పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పిన త్రివిధ దళాల సైనికులకు, ప్రధాని నరేంద్ర మోడీకి సంఘీభావంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రలో భాగంగా యాడికి పాత పోలీస్ స్టేషన్ నుంచి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వరకు రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రలో పాల్గొనాలని కోరారు.

భారత సైనికులకు ఎస్ఆర్ఐటి కళాశాల రూ. 10 లక్షల విరాళం అందజేత

మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు

విశాలాంధ్ర-శింగనమల : దేశ రక్షణ కోసం నిరంతరం ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి సేవలందిస్తున్న భారత సైనికుల పట్ల కృతజ్ఞతగా, అనంతపురం, బుక్కరాయసముద్రం మండలంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటి) తరఫున రూ.10 లక్షల విరాళాన్ని మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భారత సైన్యానికి అందజేశారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత సైనికులు ప్రదర్శించిన సాహసానికి, త్యాగానికి గుర్తింపుగా హైదరాబాద్‌లోని తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియాకు చెందిన ప్రముఖ సైనికాధికారులు బ్రిగేడియర్ నంజుం దేశ్వర ఎన్.వి, కర్నల్ వి.సురేష్‌గౌడ్ సమక్షంలో జొన్నలగడ్డ పద్మావతి వైస్ చైర్మన్ డాక్టర్ ఎం.రంజిత్ రెడ్డిలు ఈ విరాళాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం పనిచేసే ప్రతి సైనికుడికి రుణపడి ఉంటామని ఈ విరాళం మా కళాశాల తరఫున అర్పించిన ఒక చిన్న నివాళి మాత్రమే. విద్యాసంస్థలుగా యువతలో దేశభక్తిని జాతీయ స్పృహ కలిగించడమే మా లక్ష్యం అన్నారు. ఆర్థిక సహాయం కాదు మనం భారత సైన్యానికి, వారి కుటుంబాలకు భరోసాగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

స్మశాన రహదారికి మరమ్మతులు

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో స్మశానానికి వెళ్లే రహదారిని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒంటెద్దు కేశవరెడ్డి, గోపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో స్మశాన రహదారికి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మరణించితే స్మశానానికి వెళ్లే రహదారిలో ముళ్ళ కంపలు, నాపరాల వడకలు ఉండి రహదారి అంత అస్తవ్యస్తంగా ఉండేది. దీంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఒంటెద్దు కేశవరెడ్డి గోపాల్ రెడ్డిల అనే తాము తమ సొంత నిధులతో సజ్జలదిన్నె స్మశానానికి వెళ్లే రహదారిని జెసిబితో ములకంపలు, నాప రాళ్ల వడకలు తొలగించామన్నారు. దీంతో గ్రామంలోని ప్రజలు స్మశాన వాటికకు వెళ్లే రహదారిని మరమ్మత్తులు చేసినందుకు ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డిలకు సజ్జలదిన్నె గ్రామ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒంటెద్దు కేశవరెడ్డి, గోపాల్ రెడ్డి లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 22, మే 2025

సర్వే నం 650-2 బాధితులకు న్యాయం చేయాలి

- సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల డిమాండ్
- రెండో రోజూ కొనసాగిన రిలే దీక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం: సర్వేనెంబర్ 650-2 బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు రెండవ రోజు కొనసాగాయి. ఈ దీక్షలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు ఎర్రంశెట్టి రమణ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో 650-2, సర్వే నెంబర్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్స్ కార్మికులు ఉద్యమాలు చేస్తున్నారు. కానీ వారి సమస్యలు రెవిన్యూ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆర్డీవో స్పందించి 650-2 సర్వే నెంబర్‌లో ఎవరైతే అనర్హులను తొలగించి, వారి దొంగ పట్టాలను రద్దుచేసి, అర్హులైన ప్లంబర్స్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు ఎర్రం శెట్టి రమణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్ కార్మిక సంఘం అధ్యక్షులు, గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, తాజుద్దీన్, రామసుబ్బయ్య, రామకృష్ణ, సురేంద్ర, మసూద్, చిన్న, నాగేంద్ర, శ్రీనివాసులు, మహిళా సమాఖ్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం ..

పెనుకొండలో ఘనంగా నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు ఋ అర్పించారు, అనంతరం పార్టీ కార్యాలయంలో టీడీపీ జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం వీర జవాన్ మురళినాయక్, మరణించిన టీడీపీ శ్రేణులకు నివాళి అర్పించారు,ఎన్టీఆర్ విగ్రంకు జ్యోతి ప్రజ్వలన చేసి మిని మహనాడు ప్రారంభించారు. తన విజయానికి కారణమైన పెనుకోండ తేదేపా శ్రేణులకు, ఎంపి బికె పార్థసారథి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మంత్రి, ఎంఎ కలిసి నియోజకవర్గా అభివృద్ధికి కష్టపడి పనిచేస్తామని కార్యకర్తలు అందరిని కలుపుకొని పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యలను మినీ మహానాడు ద్వారా జిల్లా మహానాడు కోసం తీర్మానాలను ప్రవేశపెట్టారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏడాది కాలం పాటు ఐదు మండలాలలో ఏమేమి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి అనే విషయాలను క్షుణ్ణంగా తెలిపారు. ముఖ్యంగా హంద్రీ నీవా కాలవ ద్వారా అన్ని చెరువులకు నీళ్లు నింపాలని, ఎంజెపి పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, నిర్వీర్యమైన హాస్టల్ భవనాలను పునర్ నిర్మించాలని, అలాగే కొత్త హాస్టల్ ఏర్పాటు చేయాలని, నగర పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేయాలని, సీసీ రోడ్లు డ్రైనేజీలు ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్య గురించి చర్చించారు, పార్టీ కోసం కార్యకర్తల కోసం కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉన్నదని అందరిని కలుపుకొని వెళ్లాల్సిన అవసరం ఉన్నదని ఎంపీ పార్థసారథి తెలిపారు, సోమందేపల్లి లో సిమెంట్ రోడ్డు వేసిన కార్యకర్తకు డబ్బులు ఇవ్వకపోతే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 4.50 నాలుగున్నర లక్షల రూపాయలు బిల్లు చేయించి వారి కుటుంబానికి అందజేశారు, గత ఐదేళ్లలో అభివృద్ధి లేక నియోజకవర్గం నిర్వీర్యం అయిందని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ జగన్ టీడీపీ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యగా కేసులు బనాయించి ఎంతో మందిని ఇబ్బందులు పాలు చేశారని భూములు ఆక్రమించుకొని వైసీపీ నైజము బయట పడిందని అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపించారని తెలిపారు. మినీ మహానాడు కార్యక్రమానికి విచ్చేసి కార్యకర్తలందరికీ మంత్రి మూడు హాట్ బాక్సులు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు కొల్లకుంట అంజన్నప్ప, నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహా యాదవ్, మండలాల కన్వీనర్లు, మాజీ ప్రతినిధులు సర్పం చులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ

విశాలాంధ్ర-ధర్మవరం : యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు. బుధ వారం రాజీవ్‌గాంధీ వర్ధంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించు కున్నారు. చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. రాజీవ్ గాంధీ పేదలకు అండదండగా ఉన్నారని తెలిపారు. నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని, దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. వారి అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు తాహిర్, కలీం, మునాఫ్, రాజు పాల్గొన్నారు.

గణితమంటే భయాందోళన వద్దు

విశాలాంధ్ర-ధర్మవరం : గణితం నేర్చుకోవడంలో భయాం దోళన ఉండరాదని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి అన్నారు. బుధవారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్‌నగర్‌లో గల ప్రధాన పౌరశాఖ గ్రంథాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమంలో భాగంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ చదువుతో పాటు గణితలో మెలకువలను పాటించాలని టీచర్ వెన్నెల ద్వారా తెలిపారు. పిల్లలకు కథలు చెప్పడం చదివించడం గురించి తెలిపారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తా యని, పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 24 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్ పాల్గొన్నారు.

కదిరి రైల్వే ఓవర్ బ్రిడ్జి బాధితులకు సంతృప్తికర ఎక్స్‌గ్రేషియా చెల్లింపు

- గత వైసిపి ప్రభుత్వంలో ఆర్‌ఓబి బాధితులకు అన్యాయం
- బాధితులకు అండగా నిలబడ్డ పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కదిరి రైల్వే ఓవర్ బ్రిడ్జి బాధితులకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులో గత వైసిపి ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిరసనగా గతంలో బాధితులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన విషయం విధితమే. ఆనాడు ఆర్‌ఓబి బాధితులకు ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అండగా నిలబడి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎక్స్‌గ్రేషియా పెంచి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరు బాధితుల స్థలాలకు కానీ ఇళ్లకు ఇష్టానుసారం కొలతలు వేసి బాధితులను భయభ్రాంతులకు గురిచేసి ఇళ్లను ఖాళీ చేయాలని గతపాలకులు హుకుం జారీ చేస్తే,నేడు పరిటాల శ్రీరామ్ సంబంధిత మంత్రులతో, ప్రభుత్వంతో మాట్లాడి గతంలో కన్నా ఒక్కో సెంటుకు ఆదనంగా రూ.4.50 లక్షలకు పైబడి బాధితులకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామని, బాధితుల పక్షాన నిలబడి సహకరించిన ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్‌కు పరిటాల శ్రీరామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా త్వరితగతిన బాధితులకు ఎక్స్ గ్రేషియా అందే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని పరిటాల శ్రీరామ్ ఆర్డీవోను కోరారు.

వేరుశనగ విత్తనాల రాయితీపై వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చించిన సత్య కుమార్

రెండు రోజుల్లోగా పంపిణీ మొదలుపెట్టాలని కలెక్టర్‌కు ఆదేశం

విశాలాంధ్ర-ధర్మవరం : ఖరీఫ్ సాగు కోసం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ విత్తన కాయలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చర్చించారు. వేరుశనగ,కంది సబ్సిడీ, సరఫరాలో ఏర్పడే సమస్యలపై అచ్చెన్నాయుడు వ్యక్తిగతంగా కలిసి ఈ సమస్యను వివరించారు. ఈ సమావేశంలో మంత్రివర్యులు సమస్యలపై సమగ్రంగా చర్చించగా, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులతో తక్షణమే చర్చించి, తగిన నిర్ణయాలు తీసుకుంటామని సత్యకుమార్కు హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సత్యకుమార్ సత్యసాయి జిల్లా కలెక్టర్ , డిఏఓ తో కూడా మాట్లాడారు. కలెక్టర్, డిఏఓ కు సంబంధిత అంశాలను వివరించి, సబ్సిడీ పంపిణీలో లోపం లేకుండా త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేరుశనగ కాయల కోసం పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చే రైతుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించాలని , నాణ్యతలో రాజీ లేకుండా నాణ్యమైన విత్తన కాయలను పంపిణీ చేయాలన్నారు. పంపిణీలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు .

ఐసెట్ ర్యాంకర్లకు అభినందనలు

విశాలాంధ్ర-ధర్మవరం : ఏపీ ఐసెట్ 2025లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను బుధవారం స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ అభినం దన శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థి యం.నారాయణ స్వామి 1582 ర్యాంకును, సోమసాయి 10వేల ర్యాంకును, రూ.15 వేలలోపు నలుగురు విద్యార్థులు, రూ.20 వేలలోపు 18 మందికి ర్యాంకులు వచ్చా యన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి రమేష్, అధ్యాపకులు శ్రీనివాసులు, శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మారుతిపురం గ్రామస్తులు సుధాకర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులతో పాటు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి వృద్ధులకు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. భవిష్యత్తులో వృద్ధాశ్రమానికి మావంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. దాతలకు వృద్ధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సేవ్ ఆర్‌డీటీ.. బచావో ఆర్‌డీటీ

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో సేవ్ ఆర్‌డిటి బచావో ఆర్‌డిటి అంటూ బుధవారం కళ్ళకు గంతలు కొట్టుకొని విన్నత నిరసన వ్యక్తం చేశారు. సర్పంచ్ కర్ణాకర్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా పేదల పాలిట కల్పవృక్షమైన ఆర్.డి.టి సంస్థకు ఫారిన్ దేశాల నుండి వచ్చే నిధుల విషయంలో ఉన్న ఎఫ్‌సిఆర్ ఏ ను ఇటీవల కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో పార్టీలకతీతంగా మతాలకతీతంగా కులాలకు అతీతంగా లక్షలాదిమంది పేద వర్గాల వారు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్.డి.టి ఎఫ్.సి.ఆర్.ఏను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ర్యాలీగా తహశీల్దార్ కార్యా లయం చేరుకుని నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ బిహెచ్ రాయుడు, గిరిధర్ నాయక్, లక్ష్మణ్, అంజినప్ప, కొంకల్లు శివన్న, పీఎం మంజునాథ్, శేఖర్, బీమా భాయ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో నాకాబందీ



విశాలాంధ్ర-ముదిగుబ్బ : ఎస్‌పి రత్న ఆదేశాల మేరకు ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామారావు తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి, పట్నం ఎస్సై రాజశేఖం సిబ్బందితో కలిసి సమస్యాత్మక గ్రామాలైన పెద్దకోట్ల, సానేవారిపల్లి గ్రామలలో నాకబంది నిర్వహించారు. ఇరు వర్గాలకు చెందిన ఇళ్లను, గడ్డివాములను, ఇంటి పరిసర ప్రాంతాలను తనిఖీ చేశ్యారు. గ్రామసభ నిర్వహించి, ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తతతో ఉండాలని స్త్రీలు, చిన్నపిల్లలు వృద్ధుల జోలికి వెళితే చట్టపరమైన కఠిన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. కక్షలు కార్పన్యాలకు దూరంగా ఉండాలని, ప్రకృతిని సంరక్షించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, దేశ పౌరుడిగా నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

సబ్సిడీ వ్యవసాయ పరికరాల పంపిణీ

విశాలాంధ్ర-గుడిబండ: సీసీ గిరి గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. వ్యవసాయ అధికారి వీర నరేష్ మాట్లాడుతూ 24 పవర్ లీడర్లు 2 బ్రష్ కట్టర్లు 15 బ్యాటరీ స్ప్రేయర్లు,3 పవర్ స్ప్రేయర్లు 2 ఇంజన్ మౌంటెడ్ స్ప్రేయర్లు,5 బోదుల గుం టుకలు, 5 మడకలు, 1 విత్తనం గొర్రు, 2 టిల్లర్లు, 4 రోటవేటర్లు సబ్సిడీ ద్వారా పంపిణీ చేశామని తెలిపారు.

భారీ జన సందోహంతో తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-రొళ్ల : ఆపరేషన్ సింధూర్ విజయ వంతం కావడంతో సైనికు లకు మద్దతుగా బుధవారం రొళ్లలో అధికారులు ప్రజలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాల, శ్రీలక్ష్మి విద్యానికేతన్ పాఠశాల,శ్రీ బాలాజీ అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాను చేత పట్టుకొని భారత్ మాతాకీ జై పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ తీరంగా ర్యాలీ యాత్ర సాగింది. కూటమి నాయుకుల ఆధ్వర్యంలో మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్థాన్లోని ఉగ్రవాదులను మట్టు పెట్టిన భారత సైన్యానికి మద్దతుగా నిలవడం ప్రతి భారతీయుని ప్రథమ విధి అన్నారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్లో భారత జవాన్ అగ్నివీర్, పెనుకొండ నియోజకవర్గానికి చెందిన గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన వ్యక్తి మురళి నాయక్ చనిపోవడం చాలా బాధాకరం అన్నారు. ఆయనకు నివా అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్షావలి,విద్యుత్ శాఖ ఎఈ నిజాముద్దీన్, బీజేపీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్.ముద్దరాజు, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.యస్ గురుమూర్తి, టీడీపీ మండల కన్వీనర్ దాసరెడ్డి, కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త టి,రంగస్వామి భాజపా మండల అధ్యక్షుడు ఐద్రినాయక్, మండల కోఆర్డినేటర్ రామకృష్ణ టి.ఎన్.టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షులు బ్యాడగేరి మూర్తి,వైస్ సర్పంచ్ ఎల్కేపల్లి రాజు, మురళి స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ యోగానంద్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు తూబినకుంట నాగేంద్ర, రమేష్ యాదవ్, డాక్టర్.నాగేంద్ర పాల్గొన్నారు.

ఉగ్రవాదులను మట్టుబెట్టిన ధీరుడు మురళి నాయక్

విశాలాంధ్ర-అగళి : పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర స్థావరాలు కూల్చిన వారిని మట్టుబెట్టిన ధైర్య సాహసాలు చేసి మురళి నాయక్ అసువులు బాశారని అయన సేవలు దేశచరిత్రలో నిలిచిపోతాయని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతాన్ని పురస్కరించుకొని దేశ సైన్యానికి మద్దతుగా బుధవారం శంకరేశ్వరస్వామి దేవాలయం నుండి ర్యాలీగా పుర వీధు ల గుండా బస్ స్టాండ్ ఆవరణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు ఊరేగింపుగా వెళ్లి మురళినాయక్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .సైన్యం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర స్థావరాలు కూల్చి వేసి వారిని మట్టుబెట్టిన ధైర్య సాహసాలు గుర్తు చేశారు. త్రివిధ దళాల సైన్యానికి ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా ఉండాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కుమారస్వామి ప్రధాన కార్యదర్శి జయన్న, కోడిపల్లి రమేష్, ఎమ్మార్ శివన్న, ఏపీవో మంజునాథ్. బిజెపి మండల అధ్యక్షులు విక్టోరియా రాణి. మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జయలక్ష్మి. టీచర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారా యణ. కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ కె ఆర్‌వి గుప్తా. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగే గౌడ్. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు. మఠం లక్ష్మీనారాయణ, గుప్తా కాలేజ్ ప్రిన్సిపాల్ రఘురాం. గోవిందప్ప. నటరాజ్. రవి, రామన్న. ది పెన్ గౌడ్. జనసేన నాయ కులు భాను ప్రకాష్. రమేష్. ప్రజలు పెద్దఎత్తున స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ధర్మవరం : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాల, ధర్మవరం స్కిల్ హబ్‌ను ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ జె.వి సురేష్ బాబు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి.హరి కృష్ణ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుండి ఎంఐఎస్ డాటా అనాలిస్ట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కోర్సును ప్రారంభించడం జరుగుతుందని ఇందుకు 10వ తరగతి, ఇంటర్ పాస్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్, డిగ్రీ (బిఏ,బీకాం) చేసి ఆసక్తి కల్గిన యువతీ యువకులు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9182288465 నంబర్లకు లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలని కోరారు. శిక్షణ అనంతరం వీరికి ఉద్యోగం అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.

ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాల వారు విద్యా సంవత్సరం 2025-2026 ప్రారంభం కాకమునుపే ముందస్తు అడ్మిషన్లు, పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మవరం ఆర్డీవో మహేషుకు పిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నందకిషోర్, ఎన్ఎస్‌యుఐ గణేష్ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరంలో ప్రైవేట్ పాఠశాల వారు రంగురంగుల కరపత్రాలతో సీబీఎస్సీ ఉన్నదని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కొన్ని ప్రైవేట్ పాఠశాల వారు హాస్టల్ పర్మిషన్ లేకపోయినా ఒక్కో విద్యార్థి దగ్గర నుండి హాస్టల్ పేరిట రూ.80 వేల నుండి రూ.90 వేలు దండుకుంటున్నారని, పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ షూ టై బెల్ట్ లాంటివి విక్రయిస్తున్నారని మండిపడ్డారు. పుస్తకాలకు ఒక్కొక్క సెట్టు రూ.6 వేల నుంచి రూ.7 వేల వరకు విక్రయిస్తు న్నారని, ఫీజు స్ట్రక్చర్ నోటీసు బోర్డులో అతికించకుండా వేల రూపాయలు దండుకుంటున్నారని, ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుణవరం, రవి, ప్రవీణ్ పాల్గొన్నారు.

లేపాక్షిలో యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

ఆసుపత్రులను తనిఖీ చేసిన కలెక్టర్ చేతన్

విశాలాంధ్ర-లేపాక్షి : జూన్ 21వ తేదిన జరిగే జిల్లా స్థాయి యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం లేపాక్షిలో యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు స్థలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జటాయువు, నంది విగ్రహం ఆర్టీసీ బస్టాండ్ వీరభద్రస్వామి దేవాలయం ముందు, నవోదయ విద్యాలయాలను పరిశీలించారు. అనంతరం లేపాక్షిలోని నవోదయ విద్యాలయంలో వేడుకలను నిర్వహించడానికి స్థలాన్ని ఎంపిక చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా మంత్ ఈ రోజు నుంచి మొదలైందన్నారు. మే 21 నుండి జూన్ 21వ తేది వరకు యోగాంధ్ర-2025 థీమ్‌తో నెల రోజులు పాటు వివిధ ప్రాంతాల్లో యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రముఖులు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యే కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపద్యంలో జిల్లాలోని ప్రజలందరికీ యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశ్యంతో అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోలి, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. మండల, వార్డులలో జరిగే యోగాకు అవసరమైన ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. గురువారం నుంచి నవోదయ విద్యాలయంలో యోగా కార్యక్రమాలు తహసిల్దార్, ప్రిన్సిపాల్, ఎంపిడిఓ ఆధ్వర్యంలో చేపట్టాలని ఆదేశించారు. అంతకు మునుపు ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. మందులు ఇచ్చే గది, ల్యాబ్ టెక్నీషియన్ రూము, కాన్పుల గదిని పరిశీలించారు. వైద్య సిబ్బంది అంతా స్థానికంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆనందకుమార్. తహసిల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ నరసింహమూర్తి, పాల్గొన్నారు..

ఎండీయూ ఆపరేటర్లను కొనసాగించాలి

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలో గత ప్రభుత్వంలో ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే ఎండీయూ ఆపరేటర్లను కొనసాగించాలని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి మండలంలోని ఎండియు ఆపరేటర్లు వినతిపత్రం అందించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2021 సంవత్సరంలో పిడిఎస్ ఇంటి టికెట్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని అప్పటి ప్రభుత్వం ఆరు సంవత్సరాలకు అగ్రిమెంట్ ద్వారా నిర్మించడం జరిగిందన్నారు ఇంకా 20 నెలలు కాలం ఉన్న క్రమంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీ వ్యవస్థను రద్దు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుందని మండల వ్యాప్తంగా పదిమంది విధులు నిర్వహిస్తున్న మమ్మల్ని కొనసాగించాలని ప్రభుత్వం తీసుకున్న ఉత్తర్వుల వలన కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎం.డి.యు.ఆపరేటర్లు, శివరాజు, రవికుమార్, మహేంద్ర గుప్తా, వెంకటేష్, గోపాల్ నాయక్, రంగస్వామి, తిప్పేస్వామి, పాల్గొన్నారు.

ఐ.ఎఫ్.ఎస్‌కు అమరాపురం యువకుడు దీక్షిత్ ఎంపిక

విశాలాంధ్ర,అమరాపురం : అమరాపురం గ్రామానికి చెందిన పద్మ, ఈశ్వరప్ప దంపతుల రెండవ కుమారుడు దీక్షిత్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐ.ఎఫ్.ఎస్)కు ఎంపికయ్యాడు. ఓపెన్ కేటగిరీలో ఏకంగా 30వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. అఖిల భారత సర్వీసులకు అమరాపురం మండలం నుంచి ఎంపికైన తొలి యువకుడిగా చరిత్ర సృష్టించాడు. పెద్ద కొడుకు మంజునాథ. చిన్న కుమారుడు దీక్షిత్ చిన్ననాటి నుంచే చదువుల్లో రాణించేవాడు. అమరాపురం స్ఫూర్తి పబ్లిక్ స్కూల్‌లో పదవ తరగతి వరకు, అనంతరం ఇంటర్ పూర్తి చేశాడు. హార్టికల్చర్‌లో డిగ్రీ పట్టా తీసుకున్నాడు. ఇంట్లో చదువుకుంటూ యూపిఎస్సీ పరీక్ష రాసి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 30వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. వ్యవసాయ కుటుం బంలో పుట్టి దేశంలోనే అత్యున్నత అఖిలభారత సర్వీసుకు ఎంపిక కావడంతో దీక్షిత్‌ను స్నేహితులు, బంధువులు అభినందించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 22, మే 2025

హంద్రీ నీవా కాలువ అభివృద్ధిపై

సవాళ్లు.. ప్రతి సవాళ్లు

విశాలాంధ్ర- ఉరవకొండ: హంద్రీనీవా కాలువ అభివృద్ధి ఎవరి హయాంలో జరిగింది అనే అంశంపై ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మధ్య సవాళ్లు ప్రతి సవాళ్లు పత్రికా ముఖంగా చేసుకున్నారు. ఈనెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉరవకొండ నియోజకవర్గం ఛాయాపురం గ్రామం వద్ద జరుగుతున్న హంద్రీనీవా వెడల్పు పనులను పరిశీలించడానికి వచ్చారు. అప్పటినుంచి ఇద్దరు నాయకుల మధ్య కాలువ అభివృద్ధిపై సవాళ్లు ప్రతి సవాళ్లు కొనసాగుతూ ఉన్నాయి. అయితే ఈనెల 21వ తేదీన ఉరవకొండలో గత ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు రాజశేఖర్ రెడ్డి హంద్రీనీవా కాలువకు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో చర్చకు కాలువ శ్రీనివాసులు హాజరు కావాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సవాల్ విసిరారు. అందుకు కాల్వ శ్రీనివాసులు కూడా బెలుగుప్ప మండలం జీడిపల్లి ప్రాజెక్టు వద్ద తాను చర్చకు వస్తున్నానని మీరు కూడా హాజరు కావాలని పత్రికాముఖంగా సవాలు విసిరారు. అనుకున్నట్లుగానే ఇద్దరు నాయకులు బుధవారం శివరామిరెడ్డి ఉరవకొండలో కాలువ శ్రీనివాసులు జీడిపల్లిలో చర్చలకు వచ్చారు . అయితే మీరు ఇక్కడికి రావాలని కాల్వ శ్రీనివాసులు కాదు మీరే ఇక్కడికి రావాలని శివరామిరెడ్డి ఇద్దరు ఫోన్లో కూడా మాట్లాడుకోవడం జరిగింది. అయితే ఇరువురు కూడా పట్టు విడువకుండా రెండు గంటల వరకు వేచి ఉండి ఎవరికి వారు వెళ్ళిపోయారు. అంతకుముందు ఉరవకొండలో ఎమ్మెల్సీ శివరామి రెడ్డి స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం నుంచి వేలాది మంది అనుచరులతో రాజశేఖర్ రెడ్డి విగ్రహ వద్దకు వెళ్లి ఆయనకు నివాళులర్పించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కి ఎదురుగా చంద్రబాబు, రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకం వద్ద ఎమ్మెల్సీ శివరామి రెడ్డి చేరుకున్నారు. తాను చర్చికి వచ్చానని కాలువ శ్రీనివాసులు వద్ద చర్చించడానికి సత్తా లేక జీడిపల్లికు వచ్చి వెనదిరిగారని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు రెండుసార్లు హంద్రీ నీవా కాలువకు శంకుస్థాపన చేసి గంప మట్టి కూడా తీయలేదన్నారు. అంతేకాకుండా 40 టిఎంసిల సామర్థ్యాన్ని కాలువను ఐదు టీఎంసీలకు కుదించిన ఘనుడు చంద్రబాబు అని ఆరోపించారు. 2004లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత హంద్రీనీవా కాలువ మొదటి దశ పనులు ప్రారంభించి 2012లో జీడిపల్లి వరకు నీటిని తీసుకురాగలిగాడని ఈ విషయం ప్రజలందరికీ కూడా తెలుసు అన్నారు. రాయలసీమలో ప్రధానంగా అనంతపురం జిల్లాను శాశ్వత కరువు నుంచి విముక్తి కలిగించాలని వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత హంద్రీనీవా కాలువను 6300 క్యూసెక్కుల నీటిని తీసుకురావడానికి జీవో విడుదల చేశారని అంతేకాకుండా 4647 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి టెండర్లు కూడా పూర్తి చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే పదివేల క్యూసెక్కుల నీటిని తీసుకొచ్చేందుకు కాలువను వెడల్పు చేస్తామని ఎన్నికలలో టిడిపి నాయకులు ఇచ్చిన హామీని అమలు చేయకుండా కేవలం 3850 క్యూసెక్కులు సామర్థ్యానికి మాత్రమే ఎందుకు వెడల్పు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పుడు చేస్తున్న హడావుడి అంతా అనంతపురం జిల్లా రైతుల అభివృద్ధికి కాదని కుప్పంకు నీళ్లు తీసుకుపోవడానికి చంద్రబాబు చేస్తున్న కుట్ర అని అభివర్ణించారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు వాస్తవాలను గుర్తించాలని హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి ఉరవకొండ నియోజకవర్గంతో పాటు అనంతపురం జిల్లాలో ప్రతి ఎకరాకి కూడా సాగునీటి అందించాలన్నారు.

కృషి, పట్టుదల ఉంటేనే లక్ష్యాన్ని చేరుకోగలం

200 మంది విద్యార్థులకు ప్రతిభ అవార్డులు పంపిణీ చేసిన ట్రస్ట్ చైర్మన్ మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ: కృషి, పట్టుదల రెండు ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం సులువు అవుతుందని మంత్రి సవితమ్మ అన్నారు. కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలని అధిరోహించొచ్చని అన్నారు. పెనుకొండ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల లో చదివి 10 వ తరగతిలో అత్యధిక మార్కులు ఇంటర్ మీడియట్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు కు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ,ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పురస్కారాలు మంత్రి సవితమ్మ పురస్కారాలు అందజేశారు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ ఏడాది పదవ తరగతి ఇంటర్మీడియట్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినులకు ప్రతిభా పురస్కారం- సేవా పురస్కారాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇవ్వడం ఎంతో సంతోషంగాఉందన్నారు.విద్యార్థులు అవసరం మేరకే సెల్ ఫోన్ వినియోగించు కోవాలన్నారు చాలామంది పేద విద్యార్థులకు చదువు కోసం, వైద్య సేవల కోసం,క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సహాయం అందించామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజినప్ప ,పలువురు కూటమి నాయకులు ట్రస్ట్ డైరెక్టర్లు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లులో ప్రసిద్ధి చెందిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నేడు గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనీల్ కుమార్ స్వామి తెలిపారు. ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ, 8 గంటలకు స్వామి దివ్య దర్శనం విశేష అలంకరము, 9.30 గంటలకు స్వామివారి హనుమద్ వత్రం ప్రారంభం, 10 గంటలకు శ్రీ సీతా రామచంద్రస్వామి, శ్రీ ఆంజనేయస్వామి క్షణక్షరి మహామంత్రం హెూమం, 12.30 గంటలకు మహాపూర్ణావతి, మహామంగ హారతి, మంత్రపుష్పం, మడుగు తేరు లాగుట, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విధుల నుంచి తొలగించడం అన్యాయం

తహసిల్దార్‌కు ఎండియూ ఆపరేటర్ల వినతి

విశాలాంధ్ర-గుంతకల్లు : గుంతకల్ పట్టణంలోని ఎండీయూ ఆపరేటర్లు బుధవారం ఎమ్మార్వో రమాదేవి, సిఎస్ డీటి సుబ్బలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమను విధుల నుంచి తొలగించడం చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు అగ్రిమెంట్ ప్రకారం 2027 వరకు కొనసాగించాలని నిబంధనలు ఉన్నాయి కానీ కూటమి ప్రభుత్వం మమ్మల్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. మాకు న్యాయం చేయాలని తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు.

నేడు నసనకోటలో మినీ మహానాడు

విశాలాంధ్ర-ఆత్మకూరు: రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు రామగిరి మండలం నరసనకోట తిరుమల దేవర దేవస్థాన కళ్యాణ మండపం నందు మినీ మహానాడు కార్యక్రమం నిర్వహిస్తున్నారని మండల పరిధిలోని నాయకులందరూ తరలిరావాలని మండల కన్వీనర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు. ఆత్మకూరు మండలంలోని మాజీ కన్వీనర్లు, పార్టీ సీనియర్ నాయకులు, టీడీపీ రాష్ట్ర, పార్లమెంట్ నియోజకవర్గ, మండల, గ్రామ అనుబంధ కమిటీ నాయకులు, యువకులు, మహిళలు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-శెట్టూరు: స్థానికంగా ఉన్న గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారి రజిని ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు కథల పుస్తకంలో చదివించడం క్విజ్ పోటీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండి పుస్తక పఠనం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులకు కథలు చెప్పించడం, పుస్తక పఠనం, డ్రాయింగ్ నేర్పించడం, పాటలు డాన్స్ చేయించారు. అనంతరం పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర పండ్ల తోటల అభివృద్ధి ప్రణాళిక

విశాలాంధ్ర-కణేకల్లు : కణేకల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాష విలేకరులతో మాట్లాడుతూ జిల్లా సమగ్ర పండ్ల తోటల అభివృద్ధి ప్రణాళికను సీఎం చంద్రబాబు నాయుడు, హైదరాబాద్‌లో ఒక కార్యక్రమంలో ఆవిష్కరించారని పండ్లతోటల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఇన్ అనంతరాయుడు పేర్కొన్నారు. పండ్ల తోటల అభివృద్ధి ఎనిమిది రకాల అంశాల పైన పరిశోధత్వక అధ్యయనం రైతన్నలకు విలువైన సలహాలు సూచనలు మార్గదర్శకాలు మార్కెటింగ్ మొదల అంశాలను ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతులందరూ సమగ్ర పండ్ల తోటల అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరించిన పుస్తకాలను ఆన్లైన్ ద్వారా రైతులందరూ ఉపయోగించుకోవాలని రైతు డిపో చాంద్ బాషా తెలిపారు.

యోగా నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిం చిన యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. డీఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టర్ తో పాటు యోగాసనాలు వేశారు. యోగామాస్టర్‌లు గురురాజా రావు, కృష్ణవేణిలు ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలను చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగా మంత్" ఈరోజు నుంచి మొదలైందన్నారు. జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్‌ను నెల రోజులపాటు "యోగా మంత్‌గా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఒక యాప్‌ని కూడా ప్రారంభించామని, ఆ యాప్‌లో అందరూ రిజిస్టర్ కావచ్చన్నారు. ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ యాప్‌ని ఉపయోగించాలన్నారు. ఈరోజు నుంచి జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం, అందరూ కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, డీఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయుష్ జిల్లా అధికారి డా.రామకుమార్, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పీడీ సలీమ్ భాష, హార్టికల్చర్ డీడీ రఘునాథరెడ్డి, డివిఈవో వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డీఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, ఐ.అండ్.పీఆర్ డీఐపీఆర్ఓ గురుస్వామిశెట్టి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డీఎస్‌డీఓ ఉదయ్‌భాస్కర్, ఆయుష్ డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర - అనంతపురం : చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ (డి ఎల్ ఐ, ఎం సి) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో చెరువుల పునరుద్ధరణ, నవీకరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న చెరువులు బలోపేతానికి చర్యలు చేపట్టడం జరుగుతోందని, ఇందులో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన 411 చెరువులు, అనంతపురం జిల్లాకు సంబంధించి 96 చెరువులను పూర్వస్థితికి తీసుకురావడంలో భాగంగా ఈ ప్రక్రియ చేపట్టడం జరుగుతోందని, ఇందుకు జిల్లాలో చెరువులను గుర్తించి తగిన ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీకి పంపించాలన్నారు. ఇప్పటికే 29 చెరువులను గుర్తించడం జరగగా, మిగిలిన చెరువులను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పండమేరు పైభాగాన, మరవవంక, నడిమివంక పైభాగాన ఉన్న చెరువులను కూడా ఇందులో ఎంపిక చేసి ఆయా చెరువులను కూడా బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీం బాషా, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, మైనర్ ఇరిగేషన్ ఈఈ రాము, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ అధికారి స్వరూప్ కళ్యాణ్, కేంద్రీయ జల సంఘం ఏడి సిహెచ్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో తరచుగా దళితులపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని దళిత సంఘాల పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండలో దళిత ప్రజా సంఘాల నాయకులు విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి పట్టణంలో బీటెక్ విద్యార్థి జేమ్స్ పై జరిగిన సంఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని దీనిని ప్రతి ఒక్కరు కూడా ఖండించాలన్నారు. దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీనుగ గోపాల్ మాట్లాడుతూ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై అగ్రకుల విద్యార్థులు కిడ్నాప్ చేసి రెండు రోజులుగా చిత్రహింసలు చేస్తూ కొట్టడం అలాగే వారు మూత్రం తాగించడం ఈ సంఘటన చాలా బాధాకరమన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న ఇంకా ఇలాంటి సంఘటనలు జరగడం శోచనీయమన్నారు. చదువుకొన్న విద్యార్థులలో ఇలాంటి కులరక్కసి ఉన్మాది ఆలోచనలు రావడం దుర్మాగమైన చర్య అని అభివర్ణించారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత మొన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో ఎస్సీ మాలల్ని మొత్తం గ్రామాన్నే బహిష్కరించడం దౌర్జన్యాలు చేయడం బీసీలను బడుగు బలహీన వర్గాలను అణిచివే ధోరణిని అవలంబిస్తున్నారన్నారు. సీఎం ఇలాకాలో ఇలా జరగడం ప్రజలలో విశ్వాసం కోల్పోతారని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేయాలనీ నిందితులను కఠినంగా శిక్షించాలని అలాగే భాధిత జేమ్స్ కు ప్రభుత్వం అండగా ఉంటూ అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులు ఇలాగే కొనసాగితే ఉద్యమాలు ఉధృతంగ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చాబాల సర్పంచ్ జగదీశ్,ఎస్సి ఏస్టి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మధుప్రసాద్,ఎస్సి జనసంఘము ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు గుడిసి రాజేష్, డి జి ఎహ్ ఎస్ ఎస్ నాయకులు లత్తవరం చంద్రశేఖర్, ప్రజాసంఘాలు నాయకులు పాల్తూరు ఆనంద్ రాజ్, ఎంఆర్ పిఎస్ వెలిగొండ ఓబయ్య, ముస్టూరు ఎర్రిస్వామి, లాలుప్రసాద్, శ్రీరాములు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

స్నాతకోత్సవం విజయవంతంపై వీసీ, రిజిస్ట్రార్ హర్షం

.విశాలాంధ్ర-జెఎన్టియుఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ 14వ స్నాతకోత్సవము విజయవంతం పై ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉపకులపతి కాన్ఫరెన్స్ హాల్లో డైరెక్టర్లు, వివిధ కమిటీల కన్వీనర్లు, మెంబర్లు, కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్, భోధన సిబ్బంది, భోధనేతర సిబ్బంది సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రతి ఉద్యోగి సహకారం ఉందని, అందరి తోడ్పాటుతోనే ఇది విజయవంతమైందని తెలిపారు. ప్రత్యేక కమిటీలు వేసి ఎటువంటి సమస్యలు రాకుండా స్నాతకోత్సవం నిర్వహించామన్నారు. ఈ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేసిన జిల్లా అధికారిక యంత్రాంగానికి, పోలీసు శాఖ, విశ్వవిద్యాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపక బృందం, విశ్వవిద్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ల్యాబ్ రికార్డులు తనిఖీ

విశాలాంధ్ర-యాడికి: చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు రికార్డులను తనిఖీ చేసి గ్రామంలో తీసిన రక్త పూతలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు గ్రామంలో ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని ల్యాబును పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతికి సూచనలు ఇచ్చారు. జ్వరంతో వచ్చిన ప్రతి ఒక్కరికి మలేరియా డెంగీ టైఫాయిడ్ చికెన్ గున్యా పరీక్షలు నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో చుక్కలూరు మేల్ సూపర్వైజర్ ఎంపీ నారాయణ ఫిమేల్ సూపర్వైజర్ బి.హేమలత, ఏఎన్ఎం జి మేరీ, ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతి ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

దేవుని మన్యం భూములు కౌలుకు వేలం...

విశాలాంధ్ర-పామిడి : మండలంలోని నెమళ్ళపల్లె గ్రామంలో ఉన్న శ్రీఆంజనేయ, ఈశ్వర, పోతులయ్య స్వాముల దేవాలయాలకు చెందిన భూములను గుత్తి ఈఓ నాగేంద్రుడు వారి ఆధ్వర్యంలో మొత్తం విస్తీర్ణం 19.13 ఎకరాల భూమిని బుధవారం బహిరంగ వేలం వేయగా మొత్తం రూ.76,500లు వచ్చింది. ఈ భూములకు గత సంవత్సరం రూ.44,700లు రాగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 31800 అదనంగా పెరిగింది. ఈ కార్యక్రమంలో నెమళ్ళ పల్లె గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారని, పామిడి కార్యనిర్వహణాధికారి ఎ.కృష్ణయ్య తెలిపారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని హిరేహల్ గ్రామంలో బుధవారం ఎస్సై గురుప్రసాద్ రెడ్డి గ్రామంలో వచ్చి ద్విచక్ర వాహనం, కార్లు నడిపే వారికి రాస్తా సురక్ష గురించి అవగాహన కల్పించారు ద్విచక్ర వాహనం నడిపేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడుపు రాదని తెలియజేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా ఉండాలనీ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజ్ రామాంజనేయులు రంగారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.